భారతీయ భాషల ప్రజాసర్వేక్షణ

People's Linguistic Survey of India

# ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల భాషలు

## సంపుటి - 3, భాగం - 1

ప్రధాన సంపాదకులు

**గణేశ్ ఎన్. దేవి**

సంపుటి సంపాదకులు

**ఉషాదేవి, అయినవోలు**

**చంద్రశేఖర రెడ్డి, దుర్గెంపూడి**

*bhasha*

ఎమెస్కో

# విషయసూచిక


కృతజ్ఞతలు 7

భారతీయ భాషల సర్వే (PLSI) ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల భాషలు – సంపాదకుల పరిచయం 9

భారతీయ భాషల సర్వేతో అనుబంధం 11

తన భాషావైవిధ్యానికి గర్వించే దేశం: ప్రధాన సంపాదకులు –జి.ఎన్.దేవి 12

ముందుమాట : డి.పి.పట్టనాయక్ 24

సంపాదకీయం: ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల భాషలు
– ఉషాదేవి అయినవోలు, చంద్రశేఖర రెడ్డి దుర్గంపూడి 27

రచయితల, అనువాదకుల వివరాలు 31

జాతీయ సంపాదకమండలి 33

List of Volumes 35


## అధికారభాషలు


1. తెలుగు 39

2. దక్కనీ ఉర్దూ 140

## ప్రధాన గిరిజన/ఆదివాసీ భాషలు


| | | |
|---|---|---|
| 3. | గోండి | 174 |
| 4. | కొండ | 205 |
| 5. | కోయ | 234 |
| 6. | కొలామి | 254 |
| 7. | కువి | 268 |
| 8. | కుయి/కూయి | 297 |
| 9. | గదబ | 304 |
| 10. | లంబాడి/బంజారా | 315 |
| 11. | సవర | 349 |


## గుర్తింపు పొందని గిరిజన/ఆదివాసి భాషలు


| | | |
|---|---|---|
| 12. | చెంచు | 375 |
| 13. | ఎరుకల | 397 |
| 14. | కుపియ | 419 |
| 15. | ములియ | 435 |
| 16. | ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపు పొందని భాషలు | 455 |


## ఇతరాలు


| | | |
|---|---|---|
| 17. | తెలుగురాష్ట్రాలలో మైనారిటీ భాషలుగా రాజ్యాంగ గుర్తింపు గల భాషలు | 469 |



# 1 తెలుగు

## 1.0 పరిచయం

భారతదేశంలో రాజ్యాంగం గుర్తించిన ప్రధాన భాషల్లో దక్షిణాదికి చెందిన తెలుగు భారతదేశ భాషల్లోనే మూడవ అతి పెద్ద భాష. హైదరాబాదు రాజధానిగా 1956లో ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశీయభాష మాత్రమే కాదు, అధికార భాషకూడా. జూన్ 2, 2014లో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది. భౌగోళిక, చారిత్రక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక కారణాల వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో అనేక ప్రధాన జాతీయ భాషలు, గిరిజన భాషలు మాట్లాడే ప్రజలు అనేకమంది నివసిస్తున్నారు. ఉర్దూ, ఇంగ్లీషు భాషలతో సహా ఎక్కువమంది మాట్లాడే, అర్థం చేసుకునే బహుభాషా, బహుసాంస్కృతిక వ్యవస్థ కలిగిన సమాజం ఇది. ప్రభుత్వ వ్యవహారాలలోనూ, విద్యావ్యవస్థలోనూ జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలోనూ ఇంగ్లీషు ఎక్కువగా వాడతారు. రాజధానిలోనూ, ఇతర పట్టణాలలోనూ ముస్లిములు అధికంగా ఉన్న ప్రాంతంలో ముస్లిములు, వారితో సహజీవనం చేసే ఇతరులు కూడా ఉర్దూ భాషను మాట్లాడతారు. 16వ శతాబ్దం నుండి సుమారు నాలుగు శతాబ్దాలు దక్కన్ ప్రాంతాన్ని పాలించిన ముస్లిం రాజుల పాలన వల్ల ఈ రాష్ట్రాలలో 'ఉర్దూ' భాష మాట్లాడే ప్రజలు అనేక జిల్లాల్లో నివసిస్తున్నారు. అయినప్పటికీ విద్య, న్యాయ, పరిపాలనా రంగాలలో 1960ల తర్వాత ఇంగ్లీషు భాషకే ప్రాధాన్యం ఏర్పడి, ఆ భాషపట్ల తెలుగువారిలో మక్కువ పెరిగింది.

భారత రాజ్యాంగం గుర్తించిన 22 షెడ్యూల్డు భాషలలో తెలుగు ఒకటి. భారత ప్రభుత్వం 2008 లో దీన్ని క్లాసికల్ లాంగ్వేజి (ప్రాచీనభాష) గా గుర్తించింది. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలలో తెలుగు మాట్లాడే అనేకమంది ఆ సరిహద్దు రాష్ట్రాలలో చేరిపోయారు. ఆ రాష్ట్రాలలో మైనారిటీ భాషావ్యవహర్తలుగా ఏర్పడ్డారు. ఉదాహరణకు, హోసూరు ప్రాంతం కర్ణాటకలోనూ, బెరహంపూర్ ప్రాంతం ఒడిశా లోనూ కలిసిపోయాయి. తమిళనాడులో వివిధ ప్రాంతాలలో తెలుగు మాట్లాడే ప్రజలెందరో ఉన్నారు. అయితే వీరిలో చాలామంది తమిళాన్నే తమ

# 3 గోండి

## 1.0 పరిచయం

ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన ఆదివాసి గిరిజనుల్లో గోండులు మిగతా గిరిజనులకంటే అధికసంఖ్యలో ఉన్నారు. వారి భాష ప్రధానంగా గోండి. భారతదేశంలోని మూడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర లలో వీళ్లు ఎక్కువగా నివసిస్తున్నారు. ఈ మూడు రాష్ట్రాలే కాకుండా కొంతమంది గోండులు ఛత్తీస్‌ఘడ్, ఒడిశా రాష్ట్రాలలో కూడా నివసిస్తున్నారు. ఇది మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందినదై, తెలుగు, కొండ కుయి/కూయి, కువి భాషలతో సన్నిహిత సంబంధం కలిగి ఉంది. పి.యస్.సుబ్రహ్మణ్యం దీన్ని మధ్య ద్రావిడ భాషా కుటుంబానికి చెందినన్నారు, కానీ భద్రిరాజు కృష్ణమూర్తి దక్షిణద్రావిడభాషా కుటుంబంలో రెండవ ఉపసమూహానికి చెందినట్లుగా వీటిని పునర్వర్గీకరించారు. ఈ భాష మాట్లాడేవారు చాలామటుకు ఉభయభాషలు లేదా బహుభాషలు అంటే తెలుగు, హిందీ, మరాఠీవంటి భాషలు కూడా మాట్లాడగలుగుతారు.

## 1.1 గోండీ భాషకు ఉన్న ఇతర పేర్లు

పి.ఎస్. సుబ్రహ్మణ్యం (1976) ప్రకారం గోండీకి రెండు స్థానికమైన పేర్లున్నాయి: కోయితూర్, (గిరిజన) కోయ (భాష) అని. గోండీ భాష మాట్లాడే గిరిజనులను గోండులు, అనే కాకుండా తోటీలు (బిరుదు గోండులు) అని కూడా అంటారు.

## 1.2 ద్రావిడ భాషా కుటుంబంలో గోండీకి గల స్థానం

క్రీ.శ. 1944లో ఎమెనో పేర్కొన్న ప్రకారం వీరు ద్రావిడ భాషలు మాట్లాడే వారిలో చాలా ముఖ్యులు. భౌగోళికంగానూ, వీరు ఎక్కువ ప్రాంతాలలో నివసిస్తుండటంవల్ల, సంఖ్యాపరంగా కూడా అన్ని గిరిజన తెగల్లోనూ వీరు చాలా ఎక్కువని చెప్పవచ్చు. వారు ఈ ఉపఖండంలో ఉన్న అనేక గిరిజన తెగలను కలుపుకున్నారు. (ఎమెనొ 1944 : 276–8) కృష్ణమూర్తి తమ పరిశోధనల ద్వారా తెలుగు, గోండి, కొండ, కుయి, కువి, పెంగో, మండ భాషలు ప్రత్యేక వర్గానికి

12

# చెంచు

## 1.0 పరిచయం

చెంచులు, శ్రీశైలం ప్రధాన ఆవాసంగా నల్లమల అటవీ ప్రాంతమంతా విస్తరించి ఉన్నారు. ఈ తెగకి చెందినవారు ప్రకాశం, కర్నూలు, గుంటూరు, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, కడపజిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాలలో నివసిస్తున్నారు. ముఖ్యంగా నల్లమల పర్వత శ్రేణుల్లో కృష్ణానదికి ఇరువైపులా, శైవక్షేత్రమైన శ్రీశైల మందిరానికి నలువైపులా వీళ్లు విస్తరించి ఉన్నారు.

చెంచులకు సంబంధించిన మందిరాలన్నీ మార్కాపురం, సిద్ధవటం, అహోబిళం, మహానంది, త్రిపురాపురం. శ్రీశైలం ఉమామహేశ్వరం, ఆలంపురం అటవీప్రాంత పరిసరాలలోనే ఉన్నాయి. గిరిజనులుగా గుర్తింపబడే  చెంచులు మాట్లాడేది తెలుగే. అయితే దీనిపై పరిశోధనలు ఎక్కువగా జరగలేదు. దీనిని 'తెలుగు మాండలికం'గా భాషావేత్తలెవరూ పేర్కొనలేదు.

అసంఖ్యాకంగా ఉన్న చెక్కినరాళ్లు, పురాతన కట్టడాలు, ట్యాంకులు, చెరువులు, కోనేరులు, కొండ గుహలు, సెలయేళ్లు, పురాతన మందిరాలు, తదితర ఆధారాలతో పలు పురావస్తు ప్రదేశాలలో ప్రాముఖ్యాన్ని కలిగి ఉన్నారు.

## 1.1 చెంచుల చరిత్ర

చెంచులు తెలుగును చాలా త్వరగా వేగంగా మాట్లాడతారు. ఈ భాషలోని పలు పదాలు అటవీ ప్రాంతాలలోని చెట్లు, జంతువులు, వేట, కాండలు, వారి ఆహారం, తల్లిదండ్రులు, పండ్లు, కూరగాయలు, సాధారణ ఉపాధులు, రంగులు వంటి పలు అంశాలకు చెందినవి ఉపయోగంలో ఉన్నాయి.

చెంచులు నివసించే ప్రదేశాలు ఎత్తైన కొండచరియలలో ఉన్నాయి. వీళ్లల్లో నాలుగు తెగల వారున్నారు. (1) అడవి చెంచులు, (2) దేవ చెంచులు, (3) బొంత చెంచులు, (4) కృష్ణ చెంచులు. వీరిలో అడవి చెంచులు వేట, తేనె సేకరణ,

# 16

# ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపు పొందని కొన్ని భాషలు

## 1.0 పరిచయం

అనేక భాషలు, వివిధ సంస్కృతులు, బహుముఖీన జీవనశైలులన్న భారతదేశంవంటి దేశంలో ఎన్ని భాషలు, ఎన్ని గిరిజన (ఆదివాసీ) తెగలు ఉన్నాయో నిర్ణయించడం కష్టం. ద్రావిడ భాషలకు సంబంధించి భాషా విశ్లేషకులు, ద్రావిడ భాషా తులనాత్మక అధ్యయనాలు చేసారు. వాటిలో చాలా భాషా సంస్కృతుల మధ్య ఎన్నో సామ్యాలు, పోలికలూ కనిపిస్తాయి. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మాట్లాడే గోండి, కొండ, కోయ, కువి, కుయిని కూడా కలుపుకొని భాషల మధ్య ఈ పోలికలు మరీ ఎక్కువ. వీటితోపాటు కొలామి, గదబలు కూడా సంస్కృతీపరంగా పై భాషలతో ఎంతో సాన్నిహిత్యం కలిగి ఉన్నాయి. ఈ గిరిజన తెగలవారంతా ఆధునిక జీవన విధానానికి ఆకర్షితులై, విద్య, ఉపాధి అవకాశాలను పొందేందుకు ప్రయత్నిస్తూ ఉండటం వల్ల, వాళ్ల వాళ్ల భాషల పట్ల, సంస్కృతి పట్ల వారి విధానంలో (దృక్పథంలో) మార్పు వస్తోంది. రాజ్యాంగ గుర్తింపు పొంది, అధికార భాషలుగా ఉన్న చాలా భాషలే 'నశించిపోతాయేమో' నన్న భయాన్ని రేకెత్తిస్తున్న ఆధునిక ప్రపంచీకరణ నేపథ్యంలో ఈ భాషలు కనుమరుగవుతాయేమోనన్న ఆందోళన చాలా సహజం.

## 1.1 గుర్తింపు పొందని భాషలు

ఆంధ్రప్రదేశ్‌లో శాస్త్రీయంగా అధ్యయనం కాని ఆదివాసీ తెగలెన్నో ఉన్నాయి. వీళ్లంతా తమను తాము ఆదివాసీలుగానే భావిస్తారు. కానీ వీళ్లలో కొందరు ఆయా భౌగోళిక సరిహద్దులలో ఉండే ప్రధాన భాషల అపభ్రంశరూపాలను దైనందిన జీవితంలో ఉపయోగిస్తుంటారు. ఆ విధంగా ఆదిలాబాద్ ప్రాంతంలోని ఒక తెగవారు తాము 'ఆదివాసీ మరాఠీ' మాట్లాడుతామనీ, ఒడిశా దగ్గరగా ఉన్న అరకు వాలీలోని కొందరు తాము మాట్లాడేది 'ఆదివాసీ ఒరియా' అనీ, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని జిల్లాలలో నివసించే కొందరు తాము మాట్లాడేది 'ఆదివాసీ తెలుగు' అనీ 'పీపుల్స్ లింగ్విస్టిక్

# 17

# తెలుగు రాష్ట్రాలలో మైనారిటీ భాషలుగా రాజ్యాంగ గుర్తింపు పొందిన భాషలు

## 1.0 పరిచయం

ఎనిమిదికోట్లకు పైగా జనాభాతో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో వివిధ భాషల, సంస్కృతుల, జాతులకు చెందిన వారెందరో కొన్ని వందల ఏళ్లుగా నివసిస్తున్నారు. భాషా ప్రాతిపదికన 1956లో ఏర్పాటుచేసిన రాష్ట్రాలలో హైదరాబాదు రాష్ట్రాన్ని అప్పటికే ఏర్పడ్డ ఆంధ్రరాష్ట్రంతో కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయింది. భారతదేశంలో అవిభక్త ఆంధ్రప్రదేశ్ చాలా ప్రాచీనమైన రాజకీయ ప్రాంతంగా ప్రాచీన సాహిత్యంలో కూడా పేర్కొనబడింది. చారిత్రకంగా ఈ ప్రాంతం ఆర్యులు, అరబ్/పర్షియన్‌లు, యూరోపియన్‌లు మొదలైన వారి అజమాయిషీని సహిస్తూ నిలదొక్కుకుంది. అందువల్లనే ఆంధ్రప్రదేశ్ విభిన్న భాషల సమాహార ప్రాంతంగా రూపొందింది. అందువల్ల ఈ ప్రాంతాలు ద్రావిడ భాషలతోపాటు, హింద్వార్య (ఇండో–ఆర్యన్) భాషలకూ నెలవయ్యాయి. ఆస్ట్రో– ఏషియాటిక్, టిబెట్, జర్మనీ భాషలు మాట్లాడే వారు కూడా ఉన్నప్పటికీ, వారి సంఖ్య చాలా తక్కువ. ఇటీవల రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ అవిభక్త ఆంధ్రప్రదేశ్‌గా ఈ వ్యాస రచనా కాలానికి ఉన్నందువల్ల వ్యాసంలో అన్నిచోట్ల 2014 జూన్ 2కు పూర్వం ఉన్న 'ఆంధ్రప్రదేశ్'నే ఉద్దేశించటం జరిగింది.

తరతరాలుగా హైదరాబాదులో అనేక ప్రాంతాల నుండి అనేక భాషలు మాట్లాడే వాళ్లు స్థానికులుగా స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. వీరిలో కొందరు నిజాం రాజుల చేత ఆహ్వానింపబడి ఉన్నత ఉద్యోగాలలో చేరి, నగరాభివృద్ధికి దోహదం చేసారు. ఇలా వచ్చిన వారిలో ఇరానియన్లు, పార్శీలు, తుర్కీలు, అఫ్ఘానులు, ఆంగ్లేయులు, ఫ్రెంచ్‌వారు, అబిసీనియన్లు మొదలైనవారు విదేశీయులు కాగా, మార్వాడీలు, గుజరాతీలు, బెంగాలీలు, తమిళులు, కన్నడీగులు, మరాఠీలు, పంజాబీలు మొదలైనవారు భారతీయులు. వీరిలో భారతరాజ్యాంగం ప్రకారం గుర్తింపు పొందిన భాషలకు చెందిన వారిని మాత్రమే ఈ వ్యాసంలో వివరించటం జరుగుతుంది. వీళ్లందరితో హైదరాబాద్ 'మినీ భారతదేశం' వలె అనిపిస్తుంది.